## క్లుప్తంగా

### మేడ్చల్ అడిషనల్ డీసీపీగా ఇక్బాల్ సిద్దిఖ్

**కుత్బుల్లాపూర్:** మేడ్చల్ అడిషనల్ డీసీపీగా మహమ్మద్ ఇక్బాల్ సిద్దిఖ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా ఏర్పడ్డ ఈ డీసీపీ పరిధిలో ఇప్పటికే డీసీపీగా శబరీష్ కొన సాగుతుండగా అడిషనల్ డీసీపీగా వెయిటింగ్‌లో ఉన్న ఇక్బాల్ సిద్దిఖ్‌ను నియమించారు.

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన శివాజీ రాజు



**కుత్బుల్లాపూర్:** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఆదివారం మేడ్చల్‌రూరల్ జిల్లా కార్యాలయ ఇన్‌చార్జ్ పాత్తూరి శివాజీ రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### గెస్ట్ లెక్చరర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

**సుభాష్‌నగర్:** కేఎం పాండు మెమోరియల్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో సబ్జెక్టులను బోధించడానికి గెస్ట్ లెక్చరర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్ బోధించడానికి బీటెక్ సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణత, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ సబ్జెక్టుకు బీఈ సెకండ్‌క్లాస్, ఎంపీహెచ్‌డబ్ల్యూ బోధించడానికి బీఎస్సీ నర్సింగ్, ఎంఎల్‌టీ కోర్స్ బోధించడానికి ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్ లేదా బీఫార్మసీ, ఎంఎస్సీ మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీలలో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. అదే విధంగా ఇంగ్లిష్ సబ్జెక్టుకు ఎంఏ ఇంగ్లిష్ పూర్తి చేసిన ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 24వ తేదీ సోమవారంలోపు మేడ్చల్ జిల్లా ఎడ్యుకేషన్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది.

### మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ నూతన కమిటీ



**నిజాంపేట్:** నిజాంపేట్ రాజీవ్‌గృహకల్పకు చెందిన మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా పోచారం ప్రభాకరెడ్డి, సభ్యులుగా మానేపల్లి నరసింగరావు, ఎర్ర దాలినాయుడు, పితాని శ్రీనివాసరావు, ముంగండ వెంకటేశ్వర రావు, అదంకి శ్రీనివాసరావు, తోట నాగభూషణం, పోతుల శ్రీనివాసరావు, సలాడి శివ, బుజ్జి, మూర్తి, రాచూరి శ్రీనివాస, పల్లె శ్రీనివాసరావు నియమితులయ్యారు.

### ఇళ్లు ధ్వంసమైన వారికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఫిషరీష్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మన్నె రాజు

**సుభాష్‌నగర్:** అకాల వర్షాలతో ఇళ్లు ధ్వంసమైన పలువురికి మేడ్చల్ జిల్లా ఫిషరీష్ కో.ఆపరేటీవ్ సొసైటీ చైర్మన్ మన్నె రాజు అండగా నిలిచారు. ఆదివారం సుభాష్‌నగర్, సూరారం కాలనీ, ఎన్టీఆర్‌నగర్‌లకు చెందిన పలువురి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మన్నె రాజు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, ప్రభుత్వ పరంగా ఇళ్లు కోల్పోయిన వారిని ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు.

### ఘనంగా శ్రావణమాస బోనాలు



**చింతల్:** చింతల్ డివిజన్ ఎన్ఎల్‌బీనగర్‌లోని పోచమ్మ ఆలయంలో శ్రావణమాస బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయగా ఆలయ కమిటీ ఆయనను సత్కరించింది. కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఆలయ ఉత్సవ కమిటీ, బీజేపీ నాయకులు ఉన్నారు.

# మహిళా భవనాలు కాగితాలకే పరిమితం

**ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని నిర్మాణ పనులు**



చెన్నారెడ్డినగర్‌లోని మహిళా భవనం స్థలంలో నిలిపిన కార్లు.. డంప్ చేసిన నిర్మాణ సామగ్రి

**రంగారెడ్డినగర్:** మహిళా గ్రూపు సభ్యులు సమస్యలు చర్చించుకోవడానికి, మహిళలకు ఉపాధి నిమిత్తం శిక్షణ తరగతులు నిర్వహించడం కోసం చేపట్టిన మహిళా భవనాల నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. కొన్ని భవనాలకు శ్లాబ్‌ల వరకు పూర్తి చేసుకుని ఆపై ప్లాస్టరింగ్ చేపట్టకపోవడం.. మరి కొన్నింటికి శంకుస్థాపనలు చేసి వదిలేయడం పరిపాటిగా మారింది.. మహిళా సాధికారికతపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు మహిళా భవనాల విషయంలో చోద్యం చూడటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చెన్నారెడ్డినగర్,వెంకట్రామిరెడ్డినగర్‌లలోని మహిళా భవనాలనే ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు.

**శంకుస్థాపనకే పరిమితం...**

◆ చెన్నారెడ్డినగర్‌లోని రూ.5లక్షల నిధులతో మహిళా భవన నిర్మాణానికి 2016 జనవరి నెలలో కార్పొరేటర్ విజయశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ పిల్లర్లు కోసం గోతులు తీసి ఆపై పత్తాలేకుండా పోయాడు. 2016 అక్టోబరు నెలలో కురిసిన భారీ వర్షాలతో పిల్లర్ల గోతులతో వర్షపు నీరు చేరడంతో చుట్టు పక్కల ఇళ్ల గోడలు చెమ్మగిల్లాయి. దీంతో స్థానికులు ఈ విషయమై కాంట్రాక్టర్‌ను నిలదీయగా తనకు సంబంధం లేదని చెప్పడంతో బస్తీ వాసులు పిల్లర్ల గోతులను మట్టితో పూడ్చివేశారు. అప్పటి నుంచి నేటి వరకు ఎనిమిదేళ్లు కావస్తున్నా మహిళ భవన నిర్మాణం చేపట్ట లేదు. దీంతో మహిళ భవనం స్థలంలో పిచ్చి మొక్కలు మొలకెత్తడంతో పాటు స్థానికంగా ఉన్న కొందరు తమ కార్లను పార్క్ చేయగా, మరికొందరు భవన నిర్మాణ సామగ్రిని డంప్ చేశారు.

**శ్లాబ్ వేసి, గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండా..**

◆ ఇక వెంకట్రామిరెడ్డినగర్‌లో రూ.5 లక్షల ఎమ్మెల్సీ నిధులతో చేపట్టిన మహిళా భవనం శ్లాబ్, గోడలకే పరిమితమైంది. పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ నిధులు చాలవని అర్ధాంతరంగా చేతులెత్తేశాడు. దీంతో ఇళ్ల మధ్యలో అసంపూర్తిగా మిగిలిన మహిళా భవనం బూత్ బంగ్లాను తలపిస్తోంది. నెలల తరబడి ఖాళీగా ఉండటంతో తాగుబోతులకు అడ్డాగా మారింది. ఈ విషయమై స్థానిక మహిళలు కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్‌ను సంప్రదించడగా రీటెండర్ పిలుస్తామని చెప్పగా ఏళ్లు గడుస్తున్నా మహిళా భవనాన్ని మోక్షం కలుగడం లేదు.





ప్లాస్టరింగ్ చేయని గోడలు, శ్లాబ్‌కే పరిమితమైన వెంకట్రామిరెడ్డినగర్‌లోని మహిళా భవనం

## ‘బీఆర్ఎస్, కాంగ్రెస్‌లతో ప్రజలు విసుగు చెందారు’

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్**



పార్టీలో చేరిన వారికి బీజేపీ కండువాలు కప్పుతున్న కూన శ్రీశైలంగౌడ్

**కుత్బుల్లాపూర్:** బీఆర్ఎస్, కాంగ్రెస్‌లతో ప్రజలు విసుగు చెందారని, ప్రధాని మోడీ నాయకత్వంలో దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న బీజేపీలో చేరేందుకు ఉత్సుకత చూపుతున్నారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఆదివారం బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో కైసర్‌నగర్, హెచ్ఏఎల్ కాలనీల నుంచి వివిధ పార్టీలకు చెందిన వంద మంది నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ.. మత రాజకీయాలు, ప్రాంతీయతత్వాలను పెంచి పోషిస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ లపై ప్రజల విముఖతతో ఉన్నారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీకి పట్టం కట్టడం ఖాయమన్నారు. ఆ రెండు పార్టీలు నాణానికి బొమ్మ, బొరుసు లాంటివని, ప్రజలు మోసపోవద్దని కోరారు. హరి కిషోర్, కిషోర్, చిన్నయ స్వామి, దివాకర్ ఘోష్, సువర్ణ, సల్మా బేగం, హేమశ్రీ, అనిత, ప్రశాంత్, అర్జిత్ పాండే, రమా పాండే, సుదీర్ యాదవ్, జయదీప్ రెడ్డి, సాంబయ్య, అజయ్, సాయి తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బావిగడ్డ రవి, డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, బీజెవైఎం నాయకుడు సాయిరామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు గోపాల్, మధు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలి



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజిస్ట్ సంధ్య

**కుత్బుల్లాపూర్:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూకట్‌పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ సంధ్య అన్నారు. ఆదివారం 10గంటల 10 నిముషాల కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెన్నెల గడ్డ కాలనీలో అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ ఉమారాణితో కలిసి ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ముఖ్యంగా ఖాళీ టైర్లు, తాగి పాడేసిన కొబ్బరి బొండాల్లో వర్షపునీరు చేరి దోమలు వృద్ధి చెందే అవకాశముందన్నారు. ఇళ్ల పరిసరాలతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో నీళ్ల నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేట్‌బషీరాబాద్ ఏసీపీగా రఘునందన్



**కుత్బుల్లాపూర్:** పేట్‌బషీరాబాద్ ఏసీపీగా రఘునందన్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఏసీపీల బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసిన రామలింగరాజు బేగంపేట ఏసీపీగా బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో రఘునందన్ వచ్చారు . సీఐ ప్రశాంత్, ఎస్ఐలు రామ్‌నారాయణ, ప్రవీణ్ కుమార్ ఆయనని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు రామలింగరాజు నుంచి రఘునందన్ బాధ్యతలు తీసుకున్నారు. శామీర్‌పేట్, అల్వాల్, జీనో వ్యాలీ, పేట్‌బషీరాబాద్ ఈ నాలుగు పోలీస్‌స్టేషన్ల పేట్‌బషీరాబాద్ ఏసీపీ పరిధిలోకి వస్తాయి. నేరాలు నియంత్రిస్తూ, దొంగతనాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని రఘునందన్ తెలిపారు.

## ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తున్నాం



సూరారం కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్:** ప్రజా సంక్షేమమే పరమావధిగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ప్రగతియాత్రలో భాగంగా ఆదివారం ఆయన సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారంకాలనీ, వీడీఆర్ స్ట్రీట్, లూయిస్ బ్రెయిలీ గల్లీల్లో పర్యటించారు. స్థానికంగా పలు అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యేకు బస్తీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోలె శ్రీకాంత్, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, పండరి యాదగిరి, వెంకటస్వామి, తారాసింగ్, ప్రభాకర్, రాజ్‌కుమార్, రవి, అంజయ్యగౌడ్, నరేందర్, వెంకటేష్‌గౌడ్, చందు, శివ, ప్రసాద్, శ్రీనివాస్, దొరబాబు, సుబ్రహ్మణ్యం, రాము తదితరులు ఉన్నారు.

### టిఫిన్ బైఠక్



టిఫిన్ బైఠక్‌లో పాల్గొన్న నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ నాయకులు

**నిజాంపేట్:** నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ నాయకులు ఆదివారం టిఫిన్ బైఠక్ నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు నిజాంపేట్ వాటర్ ట్యాంక్ సమీపంలోని మల్లన్న గుడి ఆవరణలో జరిగిన టిఫిన్ బైఠక్‌కు మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయయారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ నేతృత్వంలో బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడానికి కలిసికట్టుగా పని చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ శంకర్‌రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్, నియోజకవర్గానికి చెందిన మండల, బూత్‌స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

### ‘హరే రామ.. హరే కృష్ణ’



**నిజాంపేట్:** నిజాంపేట్‌లోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో వారం రోజుల పాటు జరిగిన ‘హరే రామ హరే రామ రామ రామ హరే హరే.. హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే’మూల మంత్ర పఠనం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన హోమ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, భక్తజనం పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేయగా పెద్ద సంఖ్యలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.

### సీజనల్ విక్రయాలు



హెచ్ఎంటీ ప్రధాన రహదారిలో...

**జగద్గిరిగుట్ట:** రెయిన్ కోట్‌ల అమ్మకాలు ఊపందుకున్నాయి. ముఖ్యంగా ఉద్యోగస్తులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు రెయిన్ కోట్ కొనుగోలు చేయక తప్పడం లేదు. దీంతో వీటి డిమాండ్ పెరిగింది. రూ.350 నుంచి రూ.700 వరకు రెయిన్ కోట్‌లను విక్రయిస్తున్నారు.

### ఫిష్.. రష్

**జగద్గిరిగుట్ట:** వీకెండ్‌లో నాన్‌వెజ్ ప్రియులు ఫిష్ రుచి చూడాలనుకున్నారు కాబోలు. చికెన్, మటన్ షాపులలో కంటే ఎక్కువగా చేపలు మార్కెట్ వద్ద ఎక్కువ రష్ కనిపించింది. ఇటీవలే కురిసిన వానలకు చేపల ధరలు తగ్గాయనా.. పోషకాల ఎక్కువ ఉంటాయనా.. తెలీదు కానీ చేపలు కొనడానికి ఎగబడ్డారు.



## ఒడి బియ్యం.. అన్నదానం



కూన మహాలక్ష్మినగర్‌లో కార్పొరేటర్ జగన్

**జగద్గిరిగుట్ట:** డివిజన్ పరిధిలోని కూన మహాలక్ష్మినగర్, సోమయ్యనగర్‌లలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత ఆదివారం భక్తులు సమర్పించిన ఒడి బియ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. స్థానిక కార్పొరేటర్ జగన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సురారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జైహింద్, కమిటీ సభ్యులు చైర్మన్ మహంకాళి, లక్ష్మయ్య, రాజు, చందు, దుర్గయ్య, బీమయ్య, విట్టల్, మల్లచారి, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**సోమయ్యనగర్‌లో...**

సోమయ్యనగర్ నల్లపోచమ్మ ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కొలన్ నీరజ హన్మంత్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో సురారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సురేష్‌రెడ్డి, కమిటీ సభ్యలు గిరి, సతీష్, గణేష్, సంపత్, విట్టల ప్రకాష్, ప్రభాకర్, ప్రభు, నర్సింహారెడ్డి, సత్తిరెడ్డి, లక్ష్మణ్, సునిల్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



పి-సోమయ్యనగర్‌లో కొలన్ నీరజ హన్మంత్‌రెడ్డి

## వరదనీటి కాలువను పరిరక్షించాలి



రంగారెడ్డినగర్‌లో వరద నీటి కాలువ ఆక్రమణకు గురికావడంతో రోడ్డుపై పారుతున్న వరదనీరు

**రంగారెడ్డినగర్:** వరదనీటి కాలువ కబ్జా కావడంతో భారీ వర్షం పడ్డ ప్రతిసారి వరద ప్రధాన రోడ్డును ముంచెత్తుతోంది. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఐడీ గాంధీనగర్ పారిశ్రామికవాడ ప్రాంతాలైన రంగారెడ్డినగర్, పంచశీల కాలనీల మీదుగా వరదనీటి కాలువను అధికారులు నిర్మించారు. గాంధీనగర్ పారిశ్రామికవాడ టెక్నోటెక్ పరిశ్రమ మీదుగా వచ్చే ఈ నీటి కాలువ కొందరికి కల్పతరువుగా మారింది. వసూల్ రాజాల ప్రోద్బలంతో పలువురు నాలాపై దుకాణాలు, డబ్బాలు ఏర్పాటు చేశారు.

◆ దీంతో ప్రస్తుతం నాలా దాదాపు కనుమరుగయ్యే పరిస్థితిలో ఉంది. ప్రతి వర్షాకాలం వరద నీరువెళ్లేందుకు దారి లేకపోవడంతో రంగారెడ్డినగర్, పంచశీల కాలనీలను వరద ముంచెత్తుతోంది. ఈ విషయమై స్థానికంగా ఉనన ప్రకృతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకుండా పోయింది. శనివారం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్, సభ్యులు యాదిరెడ్డి, బరిగెల వెంకటేష్, రవి నాలాను పరిరక్షించాలని ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసి విన్నవించారు.

## వాటర్ ట్యాంకర్ ఢీకొట్టడంతో మహిళ మృతి



ప్రమాదానికి కారణమైన వాటర్ ట్యాంకర్

**దుండిగల్:** రోడ్డుపై నడుచుకుంటు వెళ్తున్న మహిళను వెనుక నుంచి వచ్చిన వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో మహిళ శరీర భాగం రెండుగా చీలిపోయి ఛిద్రమై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లంపేటకు చెందిన కవిత(35) బౌరంపేటలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆయాగా పని చేస్తుంది. కాగా ఎప్పటి లాగే విధులు ముగించుకుని ఆదివారం శంభీపూర్ నుంచి మల్లంపేట వైపు నడుచుకుంటు వెళ్తోంది. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టి ఆమెపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కుత్బుల్లాపూర్:** వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకరించాలని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి పలు సమస్యలపై ప్రజలు ఆదివారం శంభీపూర్‌లోని ఆయన నివాసానికి వచ్చి ఫిర్యాదు చేశారు. వీటిపై వెంటనే స్పందించి ఆయన అధికారులతో ఫోన్లలో మాట్లాడి సమస్య పరిష్కరించమని ఆదేశిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాజు మాట్లాడుతూ.. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి పార్టీ శ్రేణులు అందుకు సహకరించాలన్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో మాన్‌సూన్ సిబ్బందితో పాటు పోలీసులు, వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. రాబోయే రోజుల్లో సైతం మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసి సమస్యలు వివరిస్తున్న ప్రజలు

# ఆందోళన బాటలో రోగులు

**అప్రకటితంగా ఆస్పత్రి మూసివేతపై ఆగ్రహం**



జీడిమెట్ల ఈఎస్ఐ డిస్పెన్సరీ గేటు ఎదుట ఆందోళనకు దిగిన పేషెంట్లు

**చింతల్:** అప్రకటితంగా ఆస్పత్రి మూసివేతతో రోగులు ఆందోళన చేపట్టిన సంఘటన జీడిమెట్ల ఈఎస్ఐ పరిధిలో చోటుచేసుకుంది. ఈఎస్ఐ వినియోగదారుల సమాచారం ప్రకారం జీడిమెట్ల డయాగ్నస్టిక్ సెంటర్‌లో ఈఎస్ఐ డిస్పెన్సరీ-1, ఈఎస్ఐ డిస్పెన్సరీ-2లు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ రెండు డిస్పెన్సరీలలో కొంతకాలంగా డాక్టర్ల కొరత వేధిస్తోంది. ఇక్కడ పని చేస్తున్న వైద్యులు ఇతర ప్రాంతాలు వెళ్లిపోతుండటంతో డాక్టర్ల కొరత తరచు ఉత్పన్నమవుతోంది.

◆ ఈఎస్ఐ డిస్పెన్సరీలలో జీడిమెట్లలో మొత్తం పదిమంది వైద్యులు ఉండగా కేవలం నలుగురుతో మాత్రమే వైద్య సేవలు అందిస్తున్నారు. కాగా ఆదివారం మరింత మంది సిబ్బంది సెలవుపై వెళ్లడంతో ఆదివారం ఉదయం ఈఎస్ఐ పేషెంట్లు, వినియోగదారులు వచ్చేసరికి గేట్లు మూసివేసి ఉన్నాయి. దీంతో ఈఎస్ఐ వచ్చిన పేషెంట్లు చెప్పా పెట్టకుండా డిస్పెన్సరీలను ఎలా మూసివేస్తారంటూ ఆందోళన చేపట్టారు.

◆ దీంతో అక్కడే ఉన్నా మరి కొంతమంది వైద్యుల, సిబ్బంది చేరుకుని ఆస్పత్రిలో కొనసాగుతున్న వైద్యుల కొరత వల్లే ఆదివారం రోజు మూసివేశామని పేర్కొన్నారు. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు ఈఎస్ఐ ఆస్పత్రి వద్దకు చేరుకుని ఆందోళన చేస్తున్న పేషెంట్లను సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది.

## క్లుప్తంగా

### మేడ్చల్ అడిషనల్ డీసీపీగా ఇక్బాల్ సిద్ధిఖ్

కుత్బుల్లాపూర్: మేడ్చల్ అడిషనల్ డీసీపీగా మహమ్మద్ ఇక్బాల్ సిద్ధిఖ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా ఏర్పడ్డ ఈ డీసీపీ పరిధిలో ఇప్పటికే డీసీపీగా శబరీష్ కొన సాగుతుండగా అడిషనల్ డీసీపీగా వెయిటింగ్‌లో ఉన్న ఇక్బాల్ సిద్ధిఖ్‌ను నియమించారు.

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన శివాజీ రాజు



కుత్బుల్లాపూర్: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఆదివారం మేడ్చల్‌రూరల్ జిల్లా కార్యాలయ ఇన్‌చార్జ్ పాత్తూరి శివాజీ రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### గెస్ట్ లెక్చరర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

సుభాష్‌నగర్: కేఎం పాండు మెమోరియల్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో సబ్జెక్ట్‌లను బోధించడానికి గెస్ట్ లెక్చరర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్ బోధించడానికి బీటెక్ సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణత, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ సబ్జెక్ట్‌కు బీఈ సెకండ్‌క్లాస్, ఎంపీహెచ్‌డబ్ల్యూ బోధించడానికి బీఎస్సీ నర్సింగ్, ఎంఎల్‌టీ కోర్స్ బోధించడానికి ఎంబీబీఎస్, బీహెచ్‌ఎంఎస్ లేదా బీఫార్మసీ, ఎంఎస్సీ మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీలలో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. అదే విధంగా ఇంగ్లిష్ సబ్జెక్ట్‌కు ఎంఏ ఇంగ్లిష్ పూర్తి చేసిన ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 24వ తేదీ సోమవారంలోపు మేడ్చల్ జిల్లా ఎడ్యుకేషన్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది.

### మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ నూతన కమిటీ



నిజాంపేట్: నిజాంపేట్ రాజీవ్‌గృహకల్పకు చెందిన మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా పోచారం ప్రభాకరెడ్డి, సభ్యులుగా మానేపల్లి నరసింగరావు, ఎర్ర దాలినాయిడు, పితాని శ్రీనివాసరావు, ముంగండ వెంకటేశ్వరరావు, అదంకి శ్రీనివాసరావు, తోట నాగభూషణం, పోతుల శ్రీనివాసరావు, సలాడి శివ, బుజ్జి, మూర్తి, రాచూరి శ్రీనివాస, పల్లె శ్రీనివాసరావు నియమితులయ్యారు.

### ఇళ్లు ధ్వంసమైన వారికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఫిషరీష్ కోఆపరేటీవ్ సొసైటీ చైర్మన్ మన్నె రాజు

సుభాష్‌నగర్: అకాల వర్షాలతో ఇళ్లు ధ్వంసమైన పలువురికి మేడ్చల్ జిల్లా ఫిషరీష్ కో.ఆపరేటీవ్ సొసైటీ చైర్మన్ మన్నె రాజు అండగా నిలిచారు. ఆదివారం సుభాష్‌నగర్, సూరారం కాలనీ, ఎన్టీఆర్‌నగర్‌లకు చెందిన పలువురి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మన్నె రాజు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, ప్రభుత్వ పరంగా ఇళ్లు కోల్పోయిన వారిని ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు.

### ఘనంగా శ్రావణమాస బోనాలు



చింతల్: చింతల్ డివిజన్ ఎన్ఎల్‌బీనగర్‌లోని పోచమ్మ ఆలయంలో శ్రావణమాస బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయగా ఆలయ కమిటీ ఆయనను సత్కరించింది. కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఆలయ ఉత్సవ కమిటీ, బీజేపీ నాయకులు ఉన్నారు.

## మహిళా భవనాలు
# కాగితాలకే పరిమితం

ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని నిర్మాణ పనులు

రంగారెడ్డినగర్: మహిళా గ్రూపు సభ్యులు సమస్యలు చర్చించుకోవడానికి, మహిళలకు ఉపాధి నిమిత్తం శిక్షణ తరగతులు నిర్వహించడం కోసం చేపట్టిన మహిళా భవనాల నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. కొన్ని భవనాలకు శ్లాబ్‌ల వరకు పూర్తి చేసుకుని ఆపై ప్లాస్టరింగ్ చేపట్టకపోవడం.. మరి కొన్నింటికి శంకుస్థాపనలు చేసి వదిలేయడం పరిపాటిగా మారింది.. మహిళా సాధికారికతపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు మహిళా భవనాల విషయంలో చోద్యం చూడటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చెన్నారెడ్డినగర్,వెంకట్రామిరెడ్డినగర్‌లలోని మహిళా భవనాలనే ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు.



చెన్నారెడ్డినగర్‌లోని మహిళా భవనం స్థలంలో నిలిపిన కార్లు.. డంప్ చేసిన నిర్మాణ సామగ్రి

**శంకుస్థాపనకే పరిమితం...**

◆ చెన్నారెడ్డినగర్‌లోని రూ.5లక్షల నిధులతో మహిళా భవన నిర్మాణానికి 2016 జనవరి నెలలో కార్పొరేటర్ విజయశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ పిల్లర్లు కోసం గోతులు తీసి ఆపై పత్తాలేకుండా పోయాడు. 2016 అక్టోబరు నెలలో కురిసిన భారీ వర్షాలతో పిల్లర్ల గోతులతో వర్షపు నీరు చేరడంతో చుట్టు పక్కల ఇళ్ల గోడలు చెమ్మగిల్లాయి. దీంతో స్థానికులు ఈ విషయమై కాంట్రాక్టర్‌ను నిలదీయగా తనకు సంబంధం లేదని చెప్పడంతో బస్తీ వాసులు పిల్లర్ల గోతులను మట్టితో పూడ్చివేశారు. అప్పటి నుంచి నేటి వరకు ఎనిమిదేళ్లు కావస్తున్నా మహిళ భవన నిర్మాణం చేపట్ట లేదు. దీంతో మహిళ భవనం స్థలంలో పిచ్చి మొక్కలు మొలకెత్తడంతో పాటు స్థానికంగా ఉన్న కొందరు తమ కార్లను పార్క్ చేయగా, మరికొందరు భవన నిర్మాణ సామగ్రిని డంప్ చేశారు.

**శ్లాబ్ వేసి, గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండా..**

◆ ఇక వెంకట్రామిరెడ్డినగర్‌లో రూ.5 లక్షల ఎమ్మెల్సీ నిధులతో చేపట్టిన మహిళా భవనం శ్లాబ్, గోడలకే పరిమితమైంది. పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ నిధులు చాలవని అర్ధాంతరంగా చేతులెత్తేశాడు. దీంతో ఇళ్ల మధ్యలో అసంపూర్తిగా మిగిలిన మహిళా భవనం బూత్ బంగ్లాను తలపిస్తోంది. నెలల తరబడి ఖాళీగా ఉండటంతో తాగుబోతులకు అడ్డాగా మారింది. ఈ విషయమై స్థానిక మహిళలు కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్‌ను సంప్రదించడగా రీటెండర్ పిలుస్తామని చెప్పగా ఏళ్లు గడుస్తున్నా మహిళా భవనాన్ని మోక్షం కలుగడం లేదు.





ప్లాస్టరింగ్ చేయని గోడలు, శ్లాబ్‌కే పరిమితమైన వెంకట్రామిరెడ్డినగర్‌లోని మహిళా భవనం

## ‘బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లతో ప్రజలు విసుగు చెందారు’

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లతో ప్రజలు విసుగు చెందారని, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న బీజేపీలో చేరేందుకు ఉత్సుకత చూపుతున్నారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఆదివారం బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో కైసర్‌నగర్, హెచ్‌ఏఎల్ కాలనీల నుంచి వివిధ పార్టీలకు చెందిన వంద మంది నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ.. మత రాజకీయాలు, ప్రాంతీయతత్వాలను పెంచి పోషిస్తున్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్ లపై ప్రజల విముఖతతో ఉన్నారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీకి పట్టం కట్టడం ఖాయమన్నారు. ఆ రెండు పార్టీలు నాణానికి బొమ్మ, బొరుసు లాంటివని, ప్రజలు మోసపోవద్దని కోరారు. హరి కిషోర్, కిషోర్, చిన్నయ స్వామి, దివాకర్ ఘోష్, సువర్ణ, సల్మా భేగం, హేమశ్రీ, అనిత, ప్రశాంత్, అర్జిత్ పాండే, రమా పాండే, సుదీర్ యాదవ్, జయదీప్ రెడ్డి, సాంబయ్య, అజయ్, సాయి తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బావిగడ్డ రవి, డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, బీజెవైఎం నాయకుడు సాయిరామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు గోపాల్, మధు, రఘు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి బీజేపీ కండువాలు కప్పుతున్న కూన శ్రీశైలంగౌడ్

## సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలి

కుత్బుల్లాపూర్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూకట్‌పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ సంధ్య అన్నారు. ఆదివారం 10గంటల 10 నిముషాల కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెన్నెలగడ్డ కాలనీలో అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ ఉమారాణితో కలిసి ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ముఖ్యంగా ఖాళీ టైర్లు, తాగి పాడేసిన కొబ్బరి బొండాల్లో వర్షపునీరు చేరి దోమలు వృద్ధి చెందే అవకాశముందన్నారు. ఇళ్ల పరిసరాలతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో నీళ్ల నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజిస్ట్ సంధ్య

## పేట్‌బషీరాబాద్ ఏసీపీగా రఘునందన్



కుత్బుల్లాపూర్: పేట్‌బషీరాబాద్ ఏసీపీగా రఘునందన్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఏసీపీల బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసిన రామలింగరాజు బేగంపేట ఏసీపీగా బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో రఘునందన్ వచ్చారు . సీఐ ప్రశాంత్, ఎస్ఐలు రామ్‌నారాయణ, ప్రవీణ్ కుమార్ ఆయనని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు రామలింగరాజు నుంచి రఘునందన్ బాధ్యతలు తీసుకున్నారు. శామీర్‌పేట్, అల్వాల్, జీనో వ్యాలీ, పేట్‌బషీరాబాద్ ఈ నాలుగు పోలీస్‌స్టేషన్ల పేట్‌బషీరాబాద్ ఏసీపీ పరిధిలోకి వస్తాయి. నేరాలు నియంత్రిస్తూ, దొంగతనాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని రఘునందన్ తెలిపారు.

## ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తున్నాం



సూరారం కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: ప్రజా సంక్షేమమే పరమావధిగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ప్రగతియాత్రలో భాగంగా ఆదివారం ఆయన సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారంకాలనీ, వీడీఆర్ స్ట్రీట్, లూయిస్ బ్రెయిలీ గల్లీల్లో పర్యటించారు. స్థానికంగా పలు అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యేకు బస్తీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, స్థానిక డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పోలె శ్రీకాంత్, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, పండరి యాదగిరి, వెంకటస్వామి, తారాసింగ్, ప్రభాకర్, రాజ్‌కుమార్, రవి, అంజయ్యగౌడ్, నరేందర్, వెంకటేష్‌గౌడ్, చందు, శివ, ప్రసాద్, శ్రీనివాస్, దొరబాబు, సుబ్రహ్మణ్యం, రాము తదితరులు ఉన్నారు.

## ‘హరే రామ.. హరే కృష్ణ’



నిజాంపేట్: నిజాంపేట్‌లోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో వారం రోజుల పాటు జరిగిన ‘హరే రామ హరే రామ రామ రామ హరే హరే.. హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే’ మూల మంత్ర పఠనం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన హోమ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, భక్తజనం పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేయగా పెద్ద సంఖ్యలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.

## టిఫిన్ బైఠక్

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ నాయకులు ఆదివారం టిఫిన్ బైఠక్ నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు నిజాంపేట్ వాటర్ ట్యాంక్ సమీపంలోని మల్లన్న గుడి ఆవరణలో జరిగిన టిఫిన్ బైఠక్‌కు మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయయారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ నేతృత్వంలో బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడానికి కలిసికట్టుగా పని చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ శంకర్‌రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్, నియోజకవర్గానికి చెందిన మండల, బూత్‌స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.



టిఫిన్ బైఠక్‌లో పాల్గొన్న నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ నాయకులు

## సీజనల్ విక్రయాలు



హెచ్‌ఎంటీ ప్రధాన రహదారిలో...

జగద్గిరిగుట్ట: రెయిన్ కోట్‌ల అమ్మకాలు ఊపందుకున్నాయి. ముఖ్యంగా ఉద్యోగస్తులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు రెయిన్ కోట్ కొనుగోలు చేయక తప్పడం లేదు. దీంతో వీటి డిమాండ్ పెరిగింది. రూ.350 నుంచి రూ.700 వరకు రెయిన్ కోట్‌లను విక్రయిస్తున్నారు.

## ఫిష్.. రష్

జగద్గిరిగుట్ట: వీకెండ్‌లో నాన్‌వెజ్ ప్రియులు ఫిష్ రుచి చూడాలనుకున్నారు కాబోలు. చికెన్, మటన్ షాపులలో కంటే ఎక్కువగా చేపలు మార్కెట్ వద్ద ఎక్కువ రష్ కనిపించింది. ఇటీవలే కురిసిన వానలకు చేపల ధరలు తగ్గాయనా.. పోషకాల ఎక్కువ ఉంటాయనా.. తెలీదు కానీ చేపలు కొనడానికి ఎగబడ్డారు.



## ఒడి బియ్యం.. అన్నదానం

జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని కూన మహాలక్ష్మినగర్, సోమయ్యనగర్‌లలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత ఆదివారం భక్తులు సమర్పించిన ఒడి బియ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. స్థానిక కార్పొరేటర్ జగన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జైహింద్, కమిటీ సభ్యులు చైర్మన్ మహంకాళి, లక్ష్మయ్య, రాజు, చందు, దుర్గయ్య, బీమయ్య, విట్టల్, మల్లచారి, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**సోమయ్యనగర్‌లో...**

సోమయ్యనగర్ నల్లపోచమ్మ ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కొలన్ నీరజ హన్మంత్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సురేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు గిరి, సతీష్, గణేష్, సంపత్, విట్టల ప్రకాష్, ప్రభాకర్, ప్రభు, నర్సింహారెడ్డి, సత్తిరెడ్డి, లక్ష్మణ్, సునీల్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



కూన మహాలక్ష్మినగర్‌లో కార్పొరేటర్ జగన్



పి-సోమయ్యనగర్‌లో కొలన్ నీరజ హన్మంత్‌రెడ్డి

## వరదనీటి కాలువను పరిరక్షించాలి

రంగారెడ్డినగర్: వరదనీటి కాలువ కబ్జా కావడంతో భారీ వర్షం పడ్డ ప్రతిసారి వరద ప్రధాన రోడ్డును ముంచెత్తుతోంది. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఐడీ గాంధీనగర్ పారిశ్రామికవాడ ప్రాంతాలైన రంగారెడ్డినగర్, పంచశీల కాలనీల మీదుగా వరదనీటి కాలువను అధికారులు నిర్మించారు. గాంధీనగర్ పారిశ్రామికవాడ టెక్నోటెక్ పరిశ్రమ మీదుగా వచ్చే ఈ నీటి కాలువ కొందరికి కల్పతరువుగా మారింది. వసూల్ రాజాల ప్రోద్బలంతో పలువురు నాలాపై దుకాణాలు, డబ్బాలు ఏర్పాటు చేశారు.

◆ దీంతో ప్రస్తుతం నాలా దాదాపు కనుమరుగయ్యే పరిస్థితిలో ఉంది. ప్రతి వర్షాకాలం వరద నీరువెళ్లేందుకు దారి లేకపోవడంతో రంగారెడ్డినగర్, పంచశీల కాలనీలను వరద ముంచెత్తుతోంది. ఈ విషయమై స్థానికంగా ఉనన ప్రకృతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకుండా పోయింది. శనివారం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్, సభ్యులు యాదిరెడ్డి, బరిగెల వెంకటేష్, రవి నాలాను పరిరక్షించాలని ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసి విన్నవించారు.



రంగారెడ్డినగర్‌లో వరద నీటి కాలువ ఆక్రమణకు గురికావడంతో రోడ్డుపై పారుతున్న వరదనీరు

## వాటర్ ట్యాంకర్ ఢీకొట్టడంతో మహిళ మృతి

దుండిగల్: రోడ్డుపై నడుచుకుంటు వెళ్తున్న మహిళను వెనుక నుంచి వచ్చిన వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో మహిళ శరీర భాగం రెండుగా చీలిపోయి ఛిద్రమై అక్కడిక్కడే మృతి చెందింది. ఈ సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లంపేటకు చెందిన కవిత(35) బౌరంపేటలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆయాగా పని చేస్తుంది. కాగా ఎప్పటి లాగే విధులు ముగించుకుని ఆదివారం శంభీపూర్ నుంచి మల్లంపేట వైపు నడుచుకుంటు వెళ్తోంది. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టి ఆమెపై నుంచి వెళ్లడంతో అక్కడిక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి కారణమైన వాటర్ ట్యాంకర్

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కుత్బుల్లాపూర్: వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకరించాలని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి పలు సమస్యలపై ప్రజలు ఆదివారం శంభీపూర్‌లోని ఆయన నివాసానికి వచ్చి ఫిర్యాదు చేశారు. వీటిపై వెంటనే స్పందించి ఆయన అధికారులతో ఫోన్లలో మాట్లాడి సమస్య పరిష్కరించమని ఆదేశిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాజు మాట్లాడుతూ.. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి పార్టీ శ్రేణులు అందుకు సహకరించాలన్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో మాన్‌సూన్ సిబ్బందితో పాటు పోలీసులు, వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. రాబోయే రోజుల్లో సైతం మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసి సమస్యలు వివరిస్తున్న ప్రజలు

# ఆందోళన బాటలో రోగులు

అప్రకటితంగా ఆస్పత్రి మూసివేతపై ఆగ్రహం

చింతల్: అప్రకటితంగా ఆస్పత్రి మూసివేతతో రోగులు ఆందోళన చేపట్టిన సంఘటన జీడిమెట్ల ఈఎస్ఐ పరిధిలో చోటుచేసుకుంది. ఈఎస్ఐ వినియోగదారుల సమాచారం ప్రకారం జీడిమెట్ల డయాగ్నస్టిక్ సెంటర్‌లో ఈఎస్ఐ డిస్పెన్సరీ-1, ఈఎస్ఐ డిస్పెన్సరీ-2లు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ రెండు డిస్పెన్సరీలలో కొంతకాలంగా డాక్టర్ల కొరత వేధిస్తోంది. ఇక్కడ పని చేస్తున్న వైద్యులు ఇతర ప్రాంతాలు వెళ్లిపోతుండటంతో డాక్టర్ల కొరత తరచు ఉత్పన్నమవుతోంది.

◆ ఈఎస్ఐ డిస్పెన్సరీలలో జీడిమెట్లలో మొత్తం పదిమంది వైద్యులు ఉండగా కేవలం నలుగురుతో మాత్రమే వైద్య సేవలు అందిస్తున్నారు. కాగా ఆదివారం మరింత మంది సిబ్బంది సెలవుపై వెళ్లడంతో ఆదివారం ఉదయం ఈఎస్ఐ పేషెంట్లు, వినియోగదారులు వచ్చేసరికి గేట్లు మూసివేసి ఉన్నాయి. దీంతో ఈఎస్ఐ వచ్చిన పేషెంట్లు చెప్పా పెట్టకుండా డిస్పెన్సరీలను ఎలా మూసివేస్తారంటూ ఆందోళన చేపట్టారు.

◆ దీంతో అక్కడే ఉన్నా మరి కొంతమంది వైద్యుల, సిబ్బంది చేరుకుని ఆస్పత్రిలో కొనసాగుతున్న వైద్యుల కొరత వల్లే ఆదివారం రోజు మూసివేశామని పేర్కొన్నారు. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు ఈఎస్ఐ ఆస్పత్రి వద్దకు చేరుకుని ఆందోళన చేస్తున్న పేషెంట్లను సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది.



జీడిమెట్ల ఈఎస్ఐ డిస్పెన్సరీ గేటు ఎదుట ఆందోళనకు దిగిన పేషెంట్లు